RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :343 శుక్రవారం, ఏప్రిల్ 10 , 2026, పేజీలు -20 వెల :5/-

## జూన్2 నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

# డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

- మిగతా2లో



# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్ని విధాల ఆదరించింది




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు.

- మిగతా2లో

# తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు. ఇరాన్-అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసం

- మిగతా2లో



# పాకిస్థాన్ పై మాకు నమ్మకం లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ను తాము విశ్వసించలేమని, అమెరికా తన

- మిగతా2లో



# కెసిఆర్‌తో కలసి

## రాష్ట్రం కోసం పనిచేస్తా

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు.తన శేషజీవితంలో కేసీఆర్ తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర

- మిగతా2లో



# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురు వారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు.

- మిగతా2లో



## పవన్ ఖేరా అరెస్ట్ పై ఉత్కంఠ

### తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు




తెలంగాణ పత్రిక ప్రతినిధి :

కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరాకు అరెస్ట్ నుంచి తాత్కాలిక ఊరట లభిస్తుందా లేదా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భూయాన్

- మిగతా2లో

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళుతుండటం పై ధర్మపురి అర్వింద్ స్పందన



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

కాంగ్రెస్ కు రాజీనామా చేసిన సీనియర్ రాజకీయవేత్త జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతుండటం పై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో బీఎస్పీ

- మిగతా2లో

## ఎమ్మెల్యే పల్లాను బురిడీ కొట్టించిన

# సైబర్ నేరగాడు



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

ఇప్పటి వరకు అనేకమందిని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు తాజాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైబర్ నేరస్థుడి చేతిలో మోస పోయారు. ఆయన నుంచి ఓ సైబర్ నేరస్థుడు రూ.లక్ష కొట్టేశాడు. ఈనెల 5న హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డికి ఓ

- మిగతా2లో

## పొంగులేటి కాదు..పొంగులూటీ

## బాంబులు పేలుతాయన్న బాంబులేటి



తెలంగాణ పత్రిక ప్రతినిధి :

పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని

- మిగతా2లో

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా..

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్–అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

## పాకిస్థాన్ పై మాకు నమ్మకం లేదు

-మొదటిపేజీ తరువాయి

అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా–మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

-మొదటిపేజీ తరువాయి

తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## పొంగులేటి కాదు..పొంగులూటీ

పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు.

## జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళుతుండటం పై ధర్మపురి అర్వింద్ స్పందన

-మొదటిపేజీ తరువాయి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో బీఎస్పీ నేత నిశాంత్ కార్తికేయను బీజేపీలోకి ఆహ్వానించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం ఒక తప్పుడు నిర్ణయమని, ఆయన తొందరపడి ఈ నిర్ణయం తీసుకున్నారని అర్వింద్ అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా జీవన్ రెడ్డి అంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొంటూనే, అస్తిత్వం కోల్పోతున్న బీఆర్ఎస్‌లో చేరడం వల్ల ప్రయోజనం ఉండదని హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌పై విమర్శలు చేస్తూ, ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి నష్టం కలిగిస్తారని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయన పార్టీలు మారుతుంటారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి విధివిధానాలు కరవయ్యాయని, ఆ పార్టీ మనుగడ కష్టమని అరవింద్ స్పష్టం చేశారు.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్ని విధాల ఆదరించింది

-మొదటిపేజీ తరువాయి

జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

-మొదటిపేజీ తరువాయి

తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాల్లో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

# పవన్ ఖేరా అరెస్ట్‌పై ఉత్కంఠ... తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరాకు అరెస్ట్ నుంచి తాత్కాలిక ఊరట లభిస్తుందా లేదా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భూయాన్ శర్మపై పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేశారన్న కేసులో, తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని కోరుతూ పవన్ ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం తన తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ కె. సుజన శుక్రవారం ఈ తీర్పును వెలువరించే అవకాశం ఉంది. అసోం పోలీసులు నమోదు చేసిన కేసు నేపథ్యంలో, అక్కడి కోర్టులను ఆశ్రయించేందుకు వీలుగా తనకు ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయాలని ఖేరా తన పిటిషన్‌లో కోరారు. ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, అసోం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. అయితే, అసోం అడ్వకేట్ జనరల్ దేవాజిత్ సైకియా ఈ వాదనలను వ్యతిరేకించారు. ఢిల్లీ నివాసి అయిన ఖేరా, హైదరాబాద్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ ఎందుకు దాఖలు చేశారో సరైన కారణాలు చూపలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రినికి భూయాన్ శర్మకు పలు విదేశీ పాస్‌పోర్టులు, విదేశాల్లో ప్రకటించని ఆస్తులు ఉన్నాయని పవన్ ఖేరా ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై అసోం పోలీసులు ఆయనపై పరువునష్టం, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 14 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలోని ఖేరా నివాసానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేరు. మరోవైపు, హైదరాబాద్‌లోని ఆయన భార్య నీలిమ ఇంటి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, అజ్ఞాతం నుంచి పవన్ ఖేరా ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఆయనపై, ఆయన భార్యపై వచ్చిన ఆరోపణలకు సీఎం సమాధానం చెప్పాలే తప్ప, పోలీసులను అడ్డుపెట్టుకోవడం సరికాదని అన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడనని, రాహుల్ గాంధీ సైనికుడిగా ప్రశ్నలు అడుగుతూనే ఉంటానని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే పల్లాను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాడు

-మొదటిపేజీ తరువాయి

ఈనెల 5న హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డికి ఓ అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి.. తాను ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీ అంటూ పరిచయం చేసుకున్నాడు. ఓ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు రూ.10 లక్షల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యేకు చెప్పాడు. దీనికిగాను ఒక్కొక్కరికి రూ.2500 చెల్లించాలని నమ్మబలికాడు. దీంతో తన నియోజకవర్గంలోని యువతకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో సదరు అపరిచిత వ్యక్తికి ఎమ్మెల్యే పల్లా.. రూ.లక్ష ఫోన్ పే చేశారు. ఆ తర్వాత ఫైనాన్స్ అడిషనల్ సెక్రటరీకి ఫోన్ చేసి డబ్బులు వచ్చాయా? అని అడిగారు. డబ్బులు రాలేదని ఆయన సమాధానం చెప్పడంతోపాటు అసలు తాను ఫోన్ చేయలేదని తెలిపారు. దీంతో మోసపోయినట్లు గుర్తించిన ఎమ్మెల్యే పల్లా.. జూబ్లీహిల్స్ పీఎస్ సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశారు. ఈ రకంగా బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సైబర్ నేరగాళ్ల బారిన పడటం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్వయంగా ఒక ప్రజాప్రతినిధిని, అది కూడా ప్రభుత్వ ఉన్నతాధికారి పేరుతో సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు కేవలం సామాన్యులనే కాకుండా, అత్యున్నత పదవుల్లో ఉన్న వారిని కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ఎమ్మెల్యే వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారే మోసపోయారంటే, సామాన్యులు ఎంత అప్రమత్తంగా ఉండాలో ఈ ఘటన ద్వారా అర్థం చేసుకోవచ్చు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవడమే దీనికి ఏకైక పరిష్కారమని పలువురు చెబుతున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, తనను తాను తెలంగాణ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ సెక్రటరీ అనంతరామిరెడ్డిగా పరిచయం చేసుకున్నాడు. ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పదవిలో ఉన్న వ్యక్తిగా నమ్మించడంతో ఎమ్మెల్యే సదరు వ్యక్తి మాటలను విశ్వసించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'వికసిత్ భారత్' పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 లక్షల వరకు రుణాలు ఇస్తామని నిందితుడు నమ్మించాడు. నియోజకవర్గంలో 40 మంది అర్హులైన లబ్దిదారుల జాబితాను పంపాలని, దరఖాస్తుకు ఈరోజే చివరి రోజని ఎమ్మెల్యేపై ఒత్తిడి పెంచాడు. ఒక్కో దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు కింద రూ.2,500ల చొప్పున, మొత్తం 40 మందికి కలిపి రూ. లక్ష తక్షణమే ఫోన్ పే చేయాలని కోరాడు. ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గంట వ్యవధిలోనే ఆ లక్ష రూపాయలను నిందితుడు చెప్పిన నంబర్‌కు బదిలీ చేశారు. డబ్బులు పంపిన తర్వాత సదరు వ్యక్తి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అది నకిలీ కాల్ అని తెలియడంతో ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. సైబర్ నిందితులపై ఈ క్రింది సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లతో ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు, వెంటనే నగదు బదిలీ చేయకుండా సంబంధిత శాఖల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. ఏ ప్రభుత్వ పథకానికి కూడా వ్యక్తిగత ఫోన్ పే నంబర్లకు డబ్బులు పంపాలని అధికారులు కోరారని అన్నారు. చెల్లింపులు ఎప్పుడూ అధికారిక పోర్టల్స్ లేదా చలాన్ల ద్వారానే జరుగుతాయని తెలిపారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ

# టీచర్ స్వర్ణలత సస్పెండ్

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్-09 ( తెలంగాణ పత్రిక )




రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి నాగ్ల మల్యాల స్వర్ణలత, తనపై అధికారుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ, దుర్భాషలాడినట్లు ఫిర్యాదులు అందాయని. ఈ ప్రవర్తన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమని ప్రాథమిక విచారణలో తేలిందని, ఉన్నతాధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి సదరు అంగన్‌వాడీ టీచర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో తెలిపారు.ఈ సస్పెన్షన్ ఆదేశాలు సదరు టీచర్‌పై పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యి, తదుపరి చర్యలు తీసుకునేంత వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ తప్పినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే జయంతి

## వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి

**-జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి**

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ - 09 ( తెలంగాణ పత్రిక )



ఏప్రిల్ 11న నిర్వహించు శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 11న ఉదయం 10-30 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించు శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ బిసి సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో కోరారు.

## పెళ్లి జంటను ఆశీర్వదించిన పల్లా సుందర్ రామిరెడ్డి



దేవరుప్పుల, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన దొడ్డి మంగమ్మ, వెంకటయ్య దంపతుల కుమారుడు దొడ్డి ప్రశాంత్- అంకిత వివాహ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, కడవెండి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు, నాయకులు ఏరువ రఫెల్ రెడ్డి, ఆవుల వీరన్న, కాశబోయిన నగేష్, కుతాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, సుడిగెల వెంకటయ్య, కాశబోయిన మల్లేష్, ఖమ్మంపాటి అశోక్ పెద్ది సత్యనారాయణ, సీతాల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటికల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

భిక్కనూరు ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మెతుకు మీనా నాగరాజు దంపతులు గృహప్రవేశానికి గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పాల్గొని రిబ్బన్ టచ్ చేసి గృహప్రవేశానికి ప్రారంభించారు, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతంగా అమలవుతుంది,నూతన గృహప్రవేశం కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం అన్నారు, ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లింగాల రాజబాబు గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,నీల ఆంజనేయులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవాస విద్యాలయాల తనిఖీలో లోపాలపై ఆగ్రహం







**-ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీకి కలెక్టర్ ఆదేశం.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాతకొత్తగూడెంలో ఉన్న సమగ్ర శిక్ష పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర ఆవాస విద్యాలయం (యుఆర్ఎస్)లను గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏడవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరీక్షించిన కలెక్టర్, విద్యార్థుల ప్రదర్శన పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు సరిగా చదవలేకపోవడానికి గల కారణాలపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన కలెక్టర్, బోధనలో లోపాలు ఎందుకు ఉన్నాయో వివరణ కోరారు. పట్టణ స్థాయి పాఠశాల అయినప్పటికీ విద్యార్థుల సామర్థ్యం తక్కువగా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన సరుకులు తగినంతగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సరఫరాలో లోపాలు ఎందుకు ఉన్నాయో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత లోపాన్ని గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కాంట్రాక్టు పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు గమనించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల అభ్యాసంపై ప్రభావం పడకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ పాఠశాలలో వీధి బాలలు, రక్షించబడిన బాలలు, డ్రాప్ అవుట్ బాలలు చదువుతున్నందున వారికి ప్రత్యేక శ్రద్ధ అవసరమని కలెక్టర్ అన్నారు . అయితే పర్యవేక్షణలో లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల నిర్వహణ, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ రాంబాయి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్







**-పనులు వేగవంతం చేయాలి అధికారులకు ఆదేశాలు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9

కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కొత్తగూడెంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో జరుగుతున్న లెవెలింగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ద్వారా భవనాల రూపకల్పన, విభాగాల వారీగా ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందించనున్న తరగతి గదులు, లైబ్రరీలు, బ్లాక్ రహదారులు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్ర సామగ్రి ఏర్పాటు చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సి.సి. రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**-మంత్రి ధనసరి అనసూయ సీతక్క సహకారంతో**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం ఏప్రిల్ 09(తెలంగాణ పత్రికా)



మహబూబాబాద్ జిల్లా, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక సహకారంతో, కొత్తగూడ మండలం లోని సాదిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన సి.సి. రోడ్లను గురువారం రోజున ఘనంగా గ్రామ సర్పంచ్ ఆలూరి కిరణ్ కుమార్ చేతుల మీదుగా పాలకాయలను కొట్టి, నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నిధుల మంజూరులో, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం. వర్షాకాలంలో వీధుల్లో రోడ్లన్నీ బురదమయంగా తయారై, ఇబ్బంది పడుతున్న గ్రామస్తులను దృష్టిలో పెట్టుకొని, నాణ్యతతో కూడిన సిమెంట్ రోడ్లను నిర్మించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి రోడ్లతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగు పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, మంత్రి సీతక్క సహకారంతో మా గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతమని, ప్రతి గల్లీలో రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామని పొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ ఆలూరి కిరణ్ కుమార్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తి కావడంతో స్థానిక కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ... మంత్రి సీతక్కకు, సర్పంచ్ ఆలూరి కిరణ్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, మండల స్థాయి నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదు

**-పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి**
**-వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్**

దేవరుప్పుల, ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక):



ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే సహించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని నీర్మాల గ్రామంలో ఆయన కూలీలు చేస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆయన సమావేశమై మాట్లాడుతూ వామపక్ష పార్టీలు ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆ స్థానంలోనే విబి రాంజీ పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురి చేస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ పథకాన్ని రద్దుచేసి ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. ఆన్లైన్లో మాస్టర్ విధానం రద్దు చేయాలని, పని దినాలు 200 రోజులకు పెంచాలని, రోజు కూలి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలని, పనిచేసే చోట నీడ సౌకర్యం కల్పించాలన్నారు. మంచినీరు, గడ్డపారలు, తట్టలు ఇవ్వాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత నెలవారి వేతనాలు చెల్లించాలన్నారు. కొంతమంది కూలీలకు ఐరీస్ రాకపోవడం వల్ల గంటల తరబడి ఉపాధి హామీ పని దగ్గర నిరీక్షించి ఇంటికి వెళ్ళిపోతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే ప్రభుత్వం ఐరీస్ పద్ధతిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామీణ పేదలతో ఆందోళన చేపడతామన్నారు. అదేవిధంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు ఎడమ వెంకట నరసింహారెడ్డి, ఎడమ సత్తి రెడ్డి, సింగారపు పరుశురాములు, నక్క పూలమ్మ, కాడబోయిన రజిత, మేడ లక్ష్మి, రామ మల్లమ్మ, ఎడమ లక్ష్మి, మల్లిపెద్ది లక్ష్మి, కొత్త నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్‌లో మెగా మాక్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఏప్రిల్ 12న మెగా మాక్ టెస్ట్ నిర్వహణ.
-యువతకు రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహణ
-ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి నగదు బహుమతులు

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్- 09 ( తెలంగాణ పత్రిక )



యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, పోలీస్ ఉద్యోగాల సాధనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో "పెద్దపల్లి యువశక్తి ప్రోగ్రామ్" లో భాగంగా నిర్వహించనున్న మెగా మాక్ టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా యువత పోలీస్ విభాగంలోఎస్ ఐ కానిస్టేబుల్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు సన్నద్ధం కావడానికి ఈ మెగా మాక్ టెస్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల విధానంలోనే రాత పరీక్ష నిర్వహించడంతో పాటు అభ్యర్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా ఫిజికల్ ఈవెంట్స్ కూడా నిర్వహించబడతాయని తెలిపారు.ఈ మెగా మాక్ టెస్ట్ ఈ నెల 12వ తేదీ ఆదివారం రోజున జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, సీఈఆర్ క్లబ్, గోదావరిఖనిలో ఉదయం 6:00 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా లో పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాత పరీక్షలో 1వ బహుమతి రూ.10,000, 2వ బహుమతి రూ.5,000, 3వ బహుమతి రూ.2,000, 4వ బహుమతి రూ.1,000 ఇవ్వబడుతాయని తెలిపారు. అలాగే ఫిజికల్ ఈవెంట్స్‌లో కూడా అదే విధంగా బహుమతులు అందజేయబడతాయని పేర్కొన్నారు.




రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈ నెల 10వ తేదీగా నిర్ణయించబడినదని, అభ్యర్థులు క్యూ ఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949725997, 9573688952, 8333044460 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యువత ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ ప్రతిభను నిరూపించుకొని పోలీస్ ఉద్యోగాల సాధనలో ముందడుగు వేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి (ఎక్స్ ఆర్మీ), యంగ్ ఇండియా మిషన్ సభ్యురాలు శ్వేత రెడ్డి, సిరిప్రియా దర్శిని తదితరులు పాల్గొన్నారు.

# 2 పాడి గేదెల పెంపకం పథకం దరఖాస్తు గడువు ఏప్రిల్ 16 వరకు పొడిగింపు

-కార్యనిర్వహక సంచాలకులు జి. శ్రావణ్ కుమార్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -09 ( తెలంగాణ పత్రిక )

వార్షిక ప్రణాళిక 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో అమలు చేస్తున్న 2 పాడి గేదెల పెంపకం పథకానికి సంబంధించి ఆన్లైన్ దరఖాస్తుల గడువును ఏప్రిల్ 16 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ కార్యనిర్వహక సంచాలకులుజి. శ్రావణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు సంబంధిత మున్సిపల్ , మండల పరిషత్ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసినది), పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, పాడి గేదెల పథకం కోసం కనీసం 10 గుంటల భూమి కలిగి ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు.కావున ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 16 లోపు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో



ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యనిర్వహక సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం

-తేమ వచ్చిన 24 గంటల్లోనే ధాన్యం కొనుగోలు, మిల్లులకు తరలింపు
-అనధికార మిల్లర్లకు ధాన్యం పంపితే కఠిన చర్యలు
-హమాలి కార్మికులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా సిద్ధం చేయాలి
-చిన్న రైతులకు ప్రాధాన్యం -- వివక్ష లేకుండా కొనుగోలు జరగాలి
-ఆన్‌లైన్ నమోదు 24 గంటల్లో 100% పూర్తి చేయాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఏప్రిల్ 09 ( తెలంగాణ పత్రిక )





జిల్లాలో రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రబీ ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో సుమారు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ధారించామని, ఏప్రిల్ లో కొనుగోలు ప్రారంభించి మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. తేమ శాతం వచ్చిన వెంటనే 24 గంటల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కొన్ని కొనుగోలు కేంద్రాలు కేటాయించని మిల్లర్లకు ధాన్యం పంపిస్తున్నట్లు గమనించామని, యాసంగి సీజన్‌లో ఇది పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఆకస్మిక వర్షాల నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని, అవసరమైన హమాలి కార్మికులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో హమాలి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. తేమ ధాన్యాన్ని ముందుగా ఎత్తివేయాలని, ఎటువంటి వివక్ష లేకుండా కొనుగోలు జరగాలని స్పష్టం చేశారు. రామగిరి గ్రామ సభలో చిన్న రైతుల ధాన్యం ముందుగా కొనుగోలు చేయలేదని వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని, ఈసారి అలాంటి పరిస్థితి రాకుండా చిన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలోపు కేటాయించిన మిల్లులకు తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు క కేంద్రాల్లో నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్ని సంచుల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలనితెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్‌ల ద్వారా 24 గంటల్లో 100% ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాధాపురం లో ఉపాధ్యాయుల ఇంటింటి బాట

-ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
-జెడ్ పి ఎస్ ఎస్ హెడ్మాస్టర్ వీరగోని రమేష్

దేవరుప్పుల, ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక):






దేవరుప్పుల మండలం లోని మాధాపురం గ్రామం, దుబ్బతండలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లల కోసం ఇంటింటి బాట పట్టారు. ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు ఇల్లిల్లు తిరుగుతూ తమ పిల్లలను మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరగోని రమేశ్ మాట్లాడుతూ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన గుణాత్మక విద్య అందించబడుతున్నదన్నారు. ప్రభుత్వం విద్యను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేస్తుందన్నారు. రుచికరమైన అల్పాహారం, పాలు, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి 3 ఉడికించిన కోడిగుడ్లు, మిగతా రోజుల్లో రాగిజావా అందిస్తున్నామన్నారు. ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించామని,తమ విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ప్రతిభాపాటవ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ ప్రదర్శించారన్నారు. నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారని తెలిపారు. తమ పాఠశాలలో డిజిటల్ విద్యా భోధన, వందలాది పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, ప్రయోగశాలలు కలిగి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా భోధనను అందిస్తున్నామన్నారు. ఇలాంటి సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నల్ల లలిత మాట్లాడుతూ 20 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో, మరో 20 మంది ఉన్నత పాఠశాలలో చేరనున్నట్టు వెల్లడించారు.దఈ కార్యక్రమంలో ఇరు పాఠశాలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ పంజాల శ్రీధర్, ఏఏపిసి చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, గౌరిశెట్టి మాధవి, రాయబారపు అశోక్, బైరి అశోక్, దివిటి వెంకటేశ్వర్లు, సలాది సత్తయ్య, శ్రీశైలం, సూర్జిత్, జీవన్, శ్రీను బాబు, అంగన్వాడి టీచర్స్, దుబ్బ తండ ఉపసర్పంచ్ యాకూబ్, గ్రామ ప్రముఖులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరడం పక్కా

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 9

ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలన కన్నా కేసీఆర్ పాలన బాగుంది.10 సంవత్సరాల కేసీఆర్ పాలనకు నేడు తిరోగమనం నడుస్తుంది. గత ప్రభుత్వంలో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంది బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను ఏనాడు పట్టించుకోలేదు. ప్రజలు కేసీఆర్ 10 సంవత్సరాల పాలన తర్వాత బెటర్ పాలన కావాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ కు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజాహితంగా కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా అమలు చేయలేకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. దీని ద్వారానే ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. రాష్ట్రస్థాయిలో పోల్చుకుంటే ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన నాయకుడు కేసీఆర్. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సాకారమైంది కేసీఆర్ తోనే.దీన్ని ఎవరు విస్మరించలేరు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలనుకుంటున్నారు. బీఆర్ఎస్ లో చేరడం కోసం నిర్ణయం తీసుకోవడం జరిగింది, దీనికి కార్యరూపం ఏవిధంగా ఉండాలనేది కేటీఆర్ నిర్ణయిస్తారు. దానికి అనుగుణంగా ముందుకెళ్లడం జరుగుతుంది అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సందర్భంగా తెలియజేశారు.

## ఏత్తొండలో అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

-భాజపా బాన్సువాడ ఇంచార్జ్ కోనేరు శశాంక్.



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9.

కోటగిరి మండలంలోని ఏత్తొండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గంగోల్ల సుశీల అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామ నాయకులు చారవాణి ద్వారా కోనేరు శశాంక్ కు సమాచారం అందించడంతో వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల కోసం బాన్సువాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం భాజపా మండల అధ్యక్షుడు వేముల నవీన్ తో పాటు భాజప స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రుద్రూర్ మండలాల అధ్యక్షులు ఏముల నవీన్ ఆలపాటి హరికృష్ణ బీజేవైఎం కోటగిరి మండల అధ్యక్షులు గుంజరీ జగదీష్ మండల ఉపాధ్యక్షులు బొనిగే శ్యాంసుందర్ కమలావర్ వెంకటేష్ కమలవర్ శివ శంకర్ గంగోల్ల శివయ్య స్వామి కాడయ్య మేతరి జల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో కేటీఆర్ పర్యటనలో తోపులాట రిపోర్టర్‌కు కాలు ఫ్యాక్చర్

-పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 09, (తెలంగాణ పత్రిక)



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా జీవన్ రెడ్డి నివాసం వద్ద భారీగా కార్యకర్తలు, అభిమానులు గుమిగూడడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేటీఆర్‌ను చూసేందుకు ఒక్కసారిగా జనసంద్రం ముందుకు రావడంతో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది.ఈ ఘటనలో క్యూ న్యూస్ రిపోర్టర్ సాయి కుమార్ తీవ్రంగా గాయపడి కాలు ఫ్యాక్చర్ అయింది. స్థానికులు, సహచర జర్నలిస్టులు అతన్ని వెంటనే సమీపంలోని ఓం శ్రీ సాయి హాస్పిటల్‌కు తరలించగా, వైద్యులు చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు సమాచారం.ఈ తోపులాటలో మరికొంతమంది జర్నలిస్టులు, కార్యకర్తలు కూడా స్వల్ప గాయాలు పొందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి, జనసమ్మర్ధాన్ని నియంత్రించేందుకు అదనపు బలగాలను మోహరించారు.ఇదిలా ఉండగా, ఘటన విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆసుపత్రికి చేరుకుని గాయపడిన రిపోర్టర్ సాయి కుమార్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్యతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో 108 అంబులెన్స్‌పై సమగ్ర ఆకస్మిక తనిఖీ



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 9

దమ్మపేట మండల 108 అంబులెన్స్ సేవలను జీవీకే ఈఎంఆర్ఐ (జీవీకే ఈఎంఆర్ఐ) గ్రీన్ హెల్త్ సర్వీస్ కేంద్ర కార్యాలయం, హైదరాబాదు నుండి వచ్చిన ఆడిటర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అడిట్ సూపర్వైజర్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో ఉన్న మెడికల్ పరికరాల పనితీరు, మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, నిర్వహణ రికార్డులు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే అత్యవసర కేసుల నిర్వహణ విధానం, సేవల సమయపాలన, సిబ్బంది పనితీరును కూడా సమీక్షించారు. మందుల నిర్వహణ సక్రమంగా ఉండటం, మెడికల్ పరికరాలు సమర్థంగా పనిచేయడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది విధి నిర్వహణను మెచ్చుకుని, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 మేనేజర్ మనోహర్, ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటి) రాము, వాహన చోదకుడు పైలెట్ లాల్‌సింగ్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ తనిఖీ నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.

## మన సామెతలు గుర్తు చేసుకుందాం

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,ఏప్రిల్ 9.(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నిరక్షరాస్యులు సైతం నిత్య జీవితం లో ఉపయోగించే వారి అనుభవంలో నుంచి తర చుగా వాడబడే సామే తలను తెలుసుకుందాం నేటి తరానికి ఇవి అర్థం అర్థం కాకున్నా వాటిలో నిగూడా అర్థం దాగి ఉంది. సామెతలు మన తెలుగు భాషకు ఒక ప్రత్యేకమైన వరం .ఇవి ప్రజల భాషలో మరల మరల వాడబడే వాక్యాలు. అ ఆలు రావు గాని అగ్రతాంబూలం కావలట ,అండలు ఉంటే కొండలు దాటవచ్చు . అంతా తెలిసిన వాడు లేడు. ఏమీ తెలియని వాడులేడు. అంత్యనిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు. అందని మాని పం డ్లకు అర్రులు సాచినట్లు! అందరిని మెప్పించడం కాని పని! అందలం ఎక్కి తే మోసే వారెవరురా? అక్క చెల్లెళ్లకు అన్నం పెట్టి లెక్క వ్రాసినట్లు. అక్కరకు రాని చుట్టము ఎందుకు?అవసరానికి ఆదుకునే వాడే అయి నవాడు. అగ్గి చూపి తే వెన్న అడక్కుండా కరుగు తుంది. అచ్చు వచ్చినభూ మి అడుగైనా చాలు. అచ్చోసిన ఆబోతు లాగా! అటుకులు బొక్కేనోరు ఆడి పోసుకునే నోరు ఊరుకో వు. అడిగితే చిరాకు అడ గకపోతే పరాకు అడిగే వాడికి చెప్పేవాడు లోకువ అడుక్కునే తినే వాళ్లకు అరవై ఊళ్ళు అడుసు తొక్కనేల కాళ్లు కడగనేల అతికించిన కోరమీసం అట్టే నిలుస్తుందా? అతి వినయం ధూర్త లక్ష ణం. అదృష్టం పండితే ఆరు నూరు అవుతాయి అదృష్టం అందలం ఎక్కిస్తే బుద్ధి బురదలో కి లాక్కెళ్ళిందట. అదృష్టం చెప్పి రాదు దురదృష్టం చెప్పి పోదు. అద్దెకు వచ్చిన గు ర్రాలు అగడ్తలు దాటు తాయా? అనగా అనగా రాగం తినగా తినగా రోగం. అనువు గాని చోట అధికులమనరాదు.

## ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ సమీపం లో గల ఈవీఎం గోదాం ను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ప్రతీ నెల నిర్వహించే నియమిత తనిఖీలలో భాగంగా ఈవీఎం గోదాంను సందర్శించి పరిశీలించారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, డబుల్ లాక్ సిస్టమ్, ఫైర్ సేఫ్టీ పరికరాలు తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల స్థితి, నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. అనంతరం వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో బియ్యంగిరి, తహసీల్దార్ హిమబిందు, రెవెన్యూ, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి

-బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు -- కలెక్టర్ అంకిత్

-చైల్డ్ రైట్స్‌పై ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9









ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో బాలల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలు, బాలల భద్రతపై సమగ్ర సమీక్ష నిర్వహించేందుకు బాలల హక్కులపై సమీక్ష సమావేశం గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల కమిషనర్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో మత్తు పదార్థాల నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం, బాల్య వివాహాల నివారణ, లింగ నిర్ధారణ కేసుల అరికట్టడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి కమిషన్‌కు తెలియజేస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు కీలకమని పేర్కొంటూ పోషకాహారం, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా ములకలపల్లి ధర్మన్న నగర్‌లో అంగన్వాడీ కేంద్రం లేకపోవడం గమనించామని, అటవీ శాఖ అనుమతుల సమస్యల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అవసరమైతే కంటైనర్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీల పిల్లల సమస్యల పరిష్కారానికి అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వయం అవసరమని తెలిపారు . జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, ఆరోగ్యం అందేలా సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో బాలసదన్ ద్వారా పిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పిల్లల సమస్యలపై తక్షణ స్పందన అందిస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణతలో బాలికలు ముందంజలో ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 23 తరువాత బడిబాట కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లో డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి హెల్త్ క్యాంపుల ద్వారా కేసులను గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల నివారణతో పాటు గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గిరిజన అటవీ ప్రాంతాల్లో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గల్లంతైన పిల్లలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా 2023, 2024, 2025 సంవత్సరాలలో జిల్లాలో నమోదైన పోక్సో, బాల్య వివాహాలు తదితర కేసుల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్‌కు వివరించారు. బాలల హక్కుల పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలుడికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కట్టుబడి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు, తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కమిటీ మెంబర్లు కంచికచర్ల వందన గౌడ్, చందన, అపర్ణ, గోగుల సరిత, ప్రేమలత, వచన్ కుమార్, భరత రాణి, సుమిత్ర దేవి, సాధిక్ భాష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, ఖమ్మం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజేత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక దందా ..ఇష్టారాజ్యం

-జాతీయ రహదారిపై కాలుస్తున్న ఇటుక

-ఇబ్బందుల్లో ప్రయాణికులు, గ్రామస్తులు

-నిబంధనలో పాటించని ఇటుక యజమానులు

ముధోల్:09ఏప్రిల్(తెలంగాణ పత్రిక)





నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఆయా ప్రధానంగా ఇటుక బట్టిల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఇటుక దందాను చేపడుతున్నారు. జాతీయ రహదారి అయినప్పటికీ ఇటుక బట్టీల యజమానులు పట్టిపట్టనట్లు చేపడుతున్న పనులు వాహనదారులకు, గ్రామస్తులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. నిబంధనలు పాటించని ఇటుక యజమానులు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని పదుల సంఖ్యలో ఇటుక బట్టిలను యజమానులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇటుక బట్టీలను ధనర్జీయే ధ్యేయంగా ఇటుకబట్టిన యజమాన్యులు పాటిస్తున్నారు. జాతీయ రహదారిపై ఇటీవలే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు లేకుండా పగలు, రాత్రి, ఉదయం అనే తేడా లేకుండా ఇటుక బట్టీలను కాలుస్తూ పొగతో వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో వాహన దారులు రోడ్డు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని పలువురు అంటున్నారు. నిబంధనలు బేఖాతారు. ఇటుక బట్టీలను తయారు చేయడానికి యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. కానీ ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో పదుల సంఖ్యలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల యజమానులు నిబంధనలు బేఖాతారు చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలను కాలుస్తూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా పెట్టుకోబట్టిలను జాతీయ రహదారుల పైన ట్రాక్టర్ల లో తీసుకెళ్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో ఇటుక దుమ్ము, ధూళి పడడంతో పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని వాహనదారులు అంటున్నారు. సంబంధిత అధికారులు జాతీయ రహదారి పైన ఇటుక బట్టీల నిర్వహణను నిలిపివేయాలని ఆయా గ్రామాల గ్రామస్తులు, రహదారులు కోరుతున్నారు.

## పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం దేశ అభివృద్ధికి దోహదం కావాలి

-ఐ ఐ సి టిప్రధాన శాస్త్రవేత్త డా. సాయినాథ్

కామారెడ్డి, ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



తెలంగాణ యూనివర్సిటీ, సౌత్ క్యాంపస్ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ఘనంగా ప్రారంభం అయ్యింది. సౌత్ క్యాంపస్ లోని సెమినార్ హాల్ లో ఈ కాన్ఫరెన్స్ ప్రారంభం అయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఐ సి టి ప్రధాన శాస్త్రవేత్త డా. సాయినాథ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిజ్ఞానం పురాతన కాలంలోనే ఉండేది అన్నారు. యూరోపియన్స్ కు శాస్త్ర విజ్ఞానం కు తెలియని సమయంలోనే భారత దేశంలో చాలా సైంటిఫిక్ ఆలోచనలు ఉన్నాయనీ అన్నారు. ఆర్యభట్ట సున్నాను కనిపెట్టడం, సుశ్రుతుడు అధునాతన సాంకేతిక పరికరాలు లేని సమయంలో కూడా సర్జరీ చేయడాన్ని కనిపెట్టాడు అన్నారు. డాల్టన్ కంటే ముందే ఇక్కడ అణువు పై కణాదుడు అణువును కనిపెట్టాడు అన్నారు. అప్పుడే ఒక అణువుపై ఒక పుస్తకం రాశారని అన్నారు. మన పూర్వ చరిత్రని తెలుసుకొని ఆ ఆలోచనలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. భారత బయోటెక్ తో కలిసి ఐఐసిటి శాస్త్రవేత్తలు కరోనా నివారణ కోసం కొవాక్సిన్ అనే వ్యాక్సిన్ ను తయారు చేశామని అన్నారు. దేశంలోని 1/4 వ వంతు ప్రజలు ఈ వ్యాక్సిన్ తీసుకున్నారనీ అన్నారు. ఇది దేశానికి చేసిన సేవగా భావిస్తున్నామని అన్నారు. ఐఐసిటి లో జరుగుతున్న వివిధ పరిశోధనల గురించి వివరించారు. మరో అతిథి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. నాగేశ్వర రావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన సాంకేతిక గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఆ రంగంలో ఎనర్జీ పరికరాల గురించి, వస్తున్న మార్పులను అధ్యయనం చేస్తూ, నూతన ఆవిష్కరణలు చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ప్రధాన వక్త ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డా. సూర్యనారాయణ మాట్లాడుతూ రేపటి పరిస్థితుల్లో ప్రపంచాన్ని ఏల బోతున్న క్వాంటం టెక్నాలజీ గురించి వివరించారు. భవిష్యత్ లో క్వాంటం టెక్నాలజీ నే సాంకేతికతకు ప్రధాన అవుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాన్ఫరెన్స్ నేపథ్యాన్ని , లక్ష్యాలను ఫిజిక్స్ విభాగం హెడ్ డా.మోహన్ బాబు వివరించారు. కార్యక్రమాన్ని ఫిజిక్స్ విభాగం చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డా.హరిత లక్కరాజు సమన్వయం చేశారు. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు డా. జి .లలిత సాంకేతిక అంశాల విభాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన వ్యాసాలతో కూడిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి. ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు వైశాలి, డా.సరిత పిట్ల, బి.దిలీప్, డా.శ్రీమాత, వివిధ విభాగాల అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ, డా.అంజయ్య, డా.నాగరాజు, డా.సబిత, డా.సునీత, డా.నారాయణ, డా.యాలాద్రి, డా.రమాదేవి, డా.ఇంద్రకరణ్, శ్రీకాంత్ గౌడ్, డా.వెంకట్ రెడ్డి, డా.శ్రీనివాస్, డా.కనకయ్య,డా. అఫ్రీన్ , వివిధ విశ్వ విద్యాలయాల నుంచి వచ్చిన ప్రతినిధులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# భిక్కనూరు హరిహర క్షేత్రంలో కన్నుల పండుగగా సప్తమ వార్షికోత్సవ వేడుకలు





భిక్కనూరు ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలోని పురాతన, ప్రసిద్ధగాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీహరిహర క్షేత్రంలో సప్తమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా, ఉదయం నుంచే ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. వైభవంగా పూజలు వార్షికోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకబృందం శాస్త్రోక్తంగా వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటగా విఘ్నాలు తొలగించే మహాగణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించి, పుణ్యవచనం, మండప దేవతల పూజలు నిర్వహించారు. అనంతరం మూలమంత్ర హవనములు, హోమగుండం వద్ద పూర్ణాహుతి, కలశ ఉద్వాసన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. ముఖ్య ఘట్టంగా లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అమ్మవార్లు మరియు పరమేశ్వరుడికి మహాభిషేకం నిర్వహించారు, శివ కేశవుల శాంతి కల్యాణం చెప్పుకోదగ్గ అంశం హరిహర క్షేత్రం ప్రత్యేకతను చాటుతూ శివ,కేశవులకు అత్యంత మనోహరంగా శాంతి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య జరిగిన ఈ కల్యాణ వేడుక కన్నుల పండువగా సాగింది. లోక కల్యాణం కోసం నిర్వహించిన ఈ శాంతి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పూజల అనంతరం భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్నప్రసాద వితరణ చేపట్టారు. వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని, ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వార్షికోత్సవంలో స్థానిక భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ప్రతినిధులు,పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో వేడుకలు అత్యంత విజయవంతంగా ముగిశాయి,ఈ కార్యక్రమంలో గజవాడ నాగరాజు–సునంద, అతిమాముల శ్రీనివాస్–సౌజన్య,పబ్బ కిరణ్ కుమార్–లక్ష్మి, గౌరిశెట్టి శ్రీనివాస్–వినోద, గౌరిశెట్టి భూమయ్య సార్, చీకోటి నాగభూషణం, పురం రాజమౌళి, వడ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తునికి వేణు, పబ్బ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో పూలే--అంబేద్కర్ జన జాతర కరపత్రం ఆవిష్కరణ



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 9:(తెలంగాణ పత్రిక)

ఈనెల 19న నల్లగొండలో జరగనున్న పూలే--అంబేద్కర్ జన జాతర కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని మిర్యాలగూడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేముడాల పరశురాములు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి 78 సంవత్సరాలు, భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు..సాంకేతిక రంగంలో దేశం ముందంజలో ఉన్నప్పటికీ, మనిషిని మనిషిగా గౌరవించే విలువలు తగ్గుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషి సమానమే అనే భావనతో సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ గత 27 సంవత్సరాలుగా అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తోందని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం అమలు సహా అనేక హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా అణగారిన వర్గాలపై అన్యాయం జరిగినప్పుడు కేవీపీఎస్ ముందుండి పోరాడుతుందని, రాజీ లేని పోరాటాల ద్వారా సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యమని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నిలిచే ప్రతి ఒక్కరూ, అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. నల్లగొండలో ఈనెల 19న జరగనున్న జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డబ్బింగ్‌కార్ మల్లేశం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ప్రజానాట్య మండలి డివిజన్ అధ్యక్షులు పోలే నాగేష్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, నాగిరెడ్డి, కేవీపీఎస్ జిల్లా నాయకులు వెంకటయ్య, పాష తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కవచ్ అద్భుతం: చీకటి ప్రయాణంలో బాలుడికి ధైర్యమిచ్చిన పోలీసులు

–కామారెడ్డిజిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర



కామారెడ్డి, ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మందలించిందని మనస్తాపంపంతంతో ఇల్లు వదిలి అర్ధరాత్రి ఒంటరి ప్రయాణంకానీ ఆ బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చింది కామారెడ్డి పోలీసుల నిశిత దృష్టి. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ కవాచ్" కేవలం నేరస్తుల వేటకే కాదు, ఆపదలో ఉన్నవారికి అభయహస్తం అని కామారెడ్డి పోలీసులు మరోసారి నిరూపించారు. నిజామాబాద్ నగరం వినాయక నగర్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడు, మాతృమూర్తి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఎవరికీ చెప్పకుండా మంగళవారం మధ్యాహ్నం తన సైకిల్‌పై నిజామాబాద్ నుండి కామారెడ్డి వైపు బయలుదేరాడు. దాదాపు 50 కిలోమీటర్ల ప్రయాణం చేసి, అర్ధరాత్రి 11:00 గంటల సమయంలో టేక్రియాల్ జంక్షన్ వద్దకు చేరుకున్నాడు. అదే సమయంలో అక్కడ "ఆపరేషన్ కవాచ్" తనిఖీలు నిర్వహిస్తున్న దేవునిపల్లి పోలీసులు.. చీకట్లో ఒంటరిగా సైకిల్‌పై వెళ్తున్న బాలుడిని గమనించారు. అనుమానం వచ్చి ఆపి, బాలుడిని ప్రేమతో పలకరించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే స్పందించిన పోలీసులు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అప్పటికే కుమారుడి ఆచూకీ తెలియక ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులు బుధవారం తెల్లవారుజామున దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ బిడ్డను కాపాడిన పోలీసులను బాధిత కుటుంబీకులు అభినందించారు ఎల్లకాలం సల్లగా ఉండాలని దేవుడ్ని వారు కోరుకున్నారు.

# ఉమ్మడి ఆస్తిపై అక్రమ మ్యూటేషన్ చేశారంటూ లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఆరోపణ

–తప్పు చేసిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఉమ్మడి కుటుంబ ఆస్తిపై అక్రమంగా మ్యూటేషన్ జరిపిన ఘటన వివాదాస్పదంగా మారింది. గంభీరావుపేట గ్రామ పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా మ్యూటేషన్‌లు జరుగుతున్నాయని బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు గురువారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గంభీరావుపేట మండల కేంద్రంలోని 1-3-27 గల ఇల్లు తన తండ్రి దివంగత లక్కిరెడ్డి ఎల్లారెడ్డి ఆస్తి అని తెలిపారు. గత సంవత్సరం వారసులందరికీ సమాచారం ఇవ్వకుండా ఎటువంటి రికార్డుల మార్పిడి చేయవద్దని గ్రామ పంచాయతీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు పట్టించుకోలేదని అన్నారు అయితే, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి తన తమ్ముడి కుమారుడు సుస్రత్ రెడ్డి పేరు మీద ఆస్తిని మ్యూటేషన్ చేసినట్లు ఆరోపించారు దీనిపై పంచాయతీ కార్యదర్శి ను నిలదీయగా సరైన సమాధానం ఇవ్వలేకపోయారని తెలిపారు. అనంతరం మ్యూటేషన్‌ను తిరిగి తన తండ్రి పేరు మీదకు మార్చినట్లు వెల్లడించారు 75 ఏళ్ల వయసులో చట్టపరంగా తనకు రావాల్సిన వాటా కోసం పోరాడుతున్న తనను అధికారులు ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయమని జగదీశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటనపై బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి వివరణ: ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి స్పందిస్తూ, జగదీశ్వర్ రెడ్డి తమ్ముడి కుమారుడు సుస్రత్ రెడ్డి వద్ద రిజిస్టర్డ్ 'విల్లింగ్ డీడ్' ఉందని, దాని ఆధారంగానే ఆన్‌లైన్‌లో మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తు సమయంలో డెత్ సర్టిఫికేట్ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి మ్యూటేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు అలాగే, జగదీశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా సంప్రదించారని, అవసరమైన పత్రాలు సమర్పించాలని సూచించినట్లు తెలిపారు. గతంలో జగదీశ్వర్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు నమోదు కాలేదని గుర్తించామని చెప్పారు పాత దరఖాస్తు పెండింగ్‌లో ఉండటంతో ప్రస్తుతం సుస్రత్ రెడ్డి పేరు మీద చేసిన మ్యూటేషన్‌ను రద్దు చేసి, తిరిగి ఆస్తిని తండ్రి ఎల్లారెడ్డి పేరు మీదకు మార్చినట్లు స్పష్టం చేశారు. ఇది కేవలం సమాచారం లోపంతో జరిగిన పొరపాటేనని పేర్కొన్నారు చివరిగా, ఇరు వర్గాలు ఈ వివాదాన్ని న్యాయస్థానంలో పరిష్కరించుకోవాలని సూచించినట్లు ఈఓ వినీల్ రెడ్డి తెలిపారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

–దంపతులకునూతన వస్త్రాలు అందజేసిన మాజీ జడ్పీటీసీ



కామారెడ్డి ,ఏప్రిల్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని కామారెడ్డి జిల్లా దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ అన్నారు. గురువారం నాడు మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన.శెట్టిపల్లి శ్రీనివాస్. కోడిపాక రజిత లు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారిద్దరికీ నూతన వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆశ బోయిన శ్రీనివాస్. పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి. మాజీ సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి. సీతారాం మధు. రామా గౌడ్.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గజవెల్లి పరమాత్మను వరించిన దళితరత్న అవార్డు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారంఏప్రిల్ 09.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి, తన లక్ష్యాన్ని చేదించి సివిల్ ఇంజనీర్ గా, ప్రభుత్వ ఉద్యోగం పొందిన దళిత బిడ్డ గజవెల్లి పరమాత్మను దళిత రత్న అవార్డు వరించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని ఎస్సీ కాలనీకి చెందిన గజవెల్లి పరమాత్మ చిన్ననాటి నుండి సేవా దృక్పథం కలవాడు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, ముందుండి తన వంతు భాగస్వామ్యాన్ని నిక్కచ్చిగా అందించేవాడు. తన ముందున్న లక్ష్యాన్ని చేదించడంలో పేదరికం అడ్డుకాదనే పట్టుదల, కృషితో చేదించి సాధించి చూపించాడు. నలుగురి పేదవారికి ఆదర్శంగా నిలిచాడు. ఆ దళితుడే గజవెల్లి పరమాత్ముడు. బాసరలో ఐఐఐటీ బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో సివిల్ ఏఈగా ప్రభుత్వ ఉద్యోగం సాధించి, పలువురికి ఆదర్శప్రాయంగా నిలిచాడు. దళితులకు తన వంతుగా తన శక్తి మేరకు సేవ చేస్తూ.. సంఘంలో పేరు ప్రఖ్యాతలు గడించాడు. తెలంగాణ ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పురస్కారాలలో ఆదివారం రవీంద్రభారతి ఆడిటోరియంలో గజవెల్లి పరమాత్మకు దళిత రత్న అవార్డును అందుకున్నాడు. దళితులకు సంబంధించిన ఆర్టికల్స్, కళాకారుల నైపుణ్యం, పాటలు, కవిత్వాలు అనేక రంగాలలో కళా నైపుణ్యం కలవాడనీ పేదలకు, బడుగు బలహీన వర్గాల అందరికీ ఆదర్శ ప్రాయుడుగా నిలిచాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న 2026 అవార్డును అందించింది. గజవెల్లి పరమాత్మ ఇంతటి అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, దళిత రత్న అవార్డు తనకు రావడానికి సహకరించిన కుల వ్రాష్ట్రఅజ నాయకులకు, గజవెల్లి పరమాత్మ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వంతుల వారి గ్రామ సేవకులనందరినీ యధావిధిగా పనుల్లోకి తీసుకో వాలి

–సిఐటియు కామారెడ్డిజిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిమాండ్

కామారెడ్డి ,ఏప్రిల్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్కి గ్రామ సేవకుల సమస్యల పరిష్కారం కోసం గురువారం మెమోరాండం అందజేసి నాఅనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే గ్రామ సేవకుల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా జిపివోలుగా అటెండర్లుగా వెళ్లినవారు వంతుల వారి గ్రామ సేవకులకు సంఘంలో గానీ కులంలో గానీ కూర్చుని మాట్లాడుకున్నదాని ప్రకారం పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు తరతరాల నుండి తాత ముత్తాతల నుండి వంశ పారంపర్యంగా వస్తున్న వృత్తిని చదువుకున్న వాళ్ళు బతకనీలే అనే పెద్ద మనసుతో పనిని వదులుకొని ఊరికి ఒక్కరిని జిపివోలుగా వీఆర్వోలుగా ఎక్కిస్తే చాలామంది మాట్లాడుకున్న అగ్రిమెంట్ ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు ఇది చాలా అన్యాయమైన పని కాబట్టి వెంటనే మాట్లాడుకున్న దాని ప్రకారం ఏ గ్రామంలో పెండింగ్ ఉన్నదో వారు కచ్చితంగా తొందర్లోనే క్లియర్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాజ్వీర్, రవి, శేఖర్ సాయిలు, అనిల్, గోపి, సాయిలు పోచయ్య రాజయ్య నర్సింలు గ్రామ సేవకులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్


## నష్టపోయిన రైతులకు ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వంరూ.20వేలు ఇవ్వాలి



కామారెడ్డి, ఏప్రిల్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ కిసాన్ సంఘ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు గురువారం కిసాన్ సంఘ్ ప్రతినిధులు జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. యాసంగి పంటలైన మొక్కజొన్న, జొన్న..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాసంగి పంటలైన మెక్కజొన్న, జొన్న పంటలు కోతకు వచ్చాయని, వెంటనే రైతులకు సరిపడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. యూరియాతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యాప్ను రద్దుచేసి రైతులకు యూరియాను సరఫరా చేయాలని కోరారు. రైతుల విస్తీర్ణం ప్రకారం రైతు భరోసా అందించాలని, ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. చెరుకు రైతుకు టన్నుకు రూ.800 బోనస్ ఇవ్వాలని, ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇవ్వాలని కోరారు. మొక్కజొన్న పంట ఎకరాకు 35 క్వింటాళ్లు, జొన్న పంట ఎకరాకు 20 క్వింటాళ్లు కొనుగోలు చేయాలన్నారు. తాము విన్నవించిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని, ఆలస్యమైతే రైతులు రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## శివరామ దీక్షితుల ఆశ్రమానికి భూదానం

-అదే గ్రామానికి చెందిన ముగ్గురు దాతలు



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 09:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో శ్రీ శివరామ దీక్షితుల భజన ఆశ్రమ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన ముగ్గురు దాతలు రెండు గుంటల భూమిని దానం చేసినట్లు భజన మండలి సభ్యులు డాక్టర్ అవుసుల నర్సింలు వెల్లడించారు . అదే గ్రామానికి చెందిన వడ్డేపల్లి జయరాం రెడ్డి, తో పాటు బైండ్ల నారాయణ, అదృష్ణ సోదరులు భూదానం చేసినట్లు ఆయన తెలిపారు, కాగా ఆశ్రమ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన డాక రెడ్డి గారిమధుసూదన్ రెడ్డి తో పాటు స్థానికులు ఆర్థిక సాయం అందజేశారని, ఇందుకు సహకరించిన దాతలకు శివరామ దీక్షితుల శిష్యులతో పాటు భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలు విన్నవించేందుకు లోనికి అనుమతి లేకపోవడం అన్యాయం: ఐఎఫ్టీయూ



కొత్తగూడెం ఆర్ సి, ఏప్రిల్ 09 (తెలంగాణ పత్రిక):

హాస్టల్ కార్మికులు, విద్యార్థుల సమస్యలను విన్నవించేందుకు వచ్చిన నాయకులను లోనికి అనుమతించకుండా పంపించడం అన్యాయమని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీలతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా హాస్టల్ వర్కర్ల జీతాలు, పర్మినెంట్ వార్డుల కొరత, హాస్టళ్లలో కనీస సౌకర్యాల సమస్యలపై పలుమార్లు ఫోన్ ద్వారా, అపాయింట్మెంట్ ద్వారా కలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయిందని తెలిపారు. చివరికి కార్యాలయానికి వెళ్లినప్పుడు కూడా లోపల ఉన్నప్పటికీ గూగుల్ మీట్లో ఉన్నానని చెప్పి కలవకుండా తిరస్కరించారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు గౌని నాగేశ్వరావు, పిడిఎస్యు జిల్లా నాయకుడు పి వెంకటేశ్ మాట్లాడుతూ, జిల్లాలోని హాస్టళ్లలో పని చేసే కార్మికుల సమస్యలు, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు, పర్మినెంట్ భవనాల కొరత, టెండర్లు వేసి జీతాలు చెల్లించని ఏజెన్సీల నిర్లక్ష్యంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నించినా స్పందన లేదని పేర్కొన్నారు. కార్మికులు, విద్యార్థుల సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని, ప్రజా ప్రతినిధులతో పాటు సంఘ నాయకులను కలవకుండా తప్పించుకోవడం సరైన విధానం కాదని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీలతపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఐఎఫ్టీయూ, పిడిఎస్యు నాయకులు డిమాండ్ చేశారు.

# వరి ధాన్యనికి మద్దతు ధర చెల్లించని రైస్ మిల్లు పై చర్య తీసుకోవాలని సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 9:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ రైతులు మరియు బీజేపీ నాయకులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పటేల్ గారికి మద్దతు ధర కంటే తక్కువ ధర కు వడ్ల కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు భరత్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2389 కంటే కొన్ని రైస్ మిల్లు 200 నుంచి 300 కు తక్కువ ధర కు వడ్లు కొనుగోలు చేస్తూ రైతుల కు తీవ్ర అన్యాయం చేస్తున్నారని రకరకాల వడ్ల పేరు చెప్పి రైతులకు అయోమయం గురి చేస్తున్నారని, వాతావరణ మార్పులకు భయపడి రైతులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు వడ్లు అమ్ముకుంటున్నారని, దీనివల్ల ప్రతి రైతుకు ఒక టాక్టర్ పై పదివేల నుండి 15 వేల వరకు నష్టం వాటిల్లుతుందని మద్దతు ధర కంటే తక్కువ ధరకు దిగుమతి చేసిన రైస్ మిల్లులకు సంబంధించిన పత్రాలను సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పటేల్ గారికి అందజేశామని దానికి సంబంధించి వారు సానుకూలంగా స్పందించారని తప్పక రైతులకు న్యాయం చేస్తానన్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు జవ్వాజి సత్యనారాయణ, ధూపాటి మట్టయ్య, బుల్లెద్దు లవయ్య, పగిడిపల్లి సోమయ్య, గ్రామ రైతులు కోల చంద్రయ్య, నక్క శీను, బంటు వెంకటేష్, పండుగ లింగయ్య, నిమ్మల జాన్ రెడ్డి, ఈదుల శ్రీకాంత్, దుండిగాల నాగేందర్, నవీన్, నరేష్, ప్రభాకర్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావుపూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

-కమిటీ అధ్యక్షునిగా - పల్లేర్ల వెంకటేష్ గౌడ్.

ఎలిగేడు, ఏప్రిల్09, (తెలంగాణ పత్రిక)

జ్యోతిరావుపూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఎలిగేడు మండలం కేంద్రంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలను గురువారం ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీ కోదండ రామాలయం సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పల్లెర్ల వెంకటేష్ గౌడ్ నర్సాపూర్ సర్పంచ్, ముఖ్య సలహాదారులుగా న్యాతరి పోచయ్య, ఉపాధ్యక్షులుగా శంకర్, ఇరుగురాల సదానందం, ప్రధాన కార్యదర్శిగా కవ్వంపల్లి నారాయణ, తండ్ర అంజయ్య, కార్యదర్శులుగా జల్లి రమేష్, బోయిన్ సత్యం, రాయపాక మనోహర్, ఎర్రోళ్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శులుగా చెవుల అజయ్, ఆసంపల్లి రవీందర్, వడ్లూరి శ్రీనివాస్, ఎర్రోళ్ల శంకర్, కోశాధికారిగా మల్లారపు అజయ్, సలహాదారుల సర్వాయిలను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జ్యోతిరావు పూలే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని. ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కప్పల ప్రవీణ్, కవ్వంపల్లి బాబయ్య, మద్దల రమాదేవి - సంపత్, రంగు లత శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పొన్నాల అనిల్, మాజీ ప్రజా ప్రతినిధులు మండిగ రాజు నరసయ్య, కవ్వంపల్లి దుర్గయ్య, ప్రభాకర్, కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ ఎలిగేడు మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్, కవ్వంపల్లి సంపత్ శంకర్ పాల్గొన్నారు.



## చిన్న శంకరంపేట మండలంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సుడిగాలి పర్యటన

-కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 9



వారం రోజుల క్రితం చిన్న శంకరంపేట మండలంలోని టీ. మాందాపూర్ తండ పంచాయతీలో మాలావత్ ప్రసాద్-తిరుమల దంపతుల కుమార్తె ప్రణయ్ శ్రీ ప్రమాదవశాస్తూ బకెట్ నీటిలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రోహిత్ గురువారం వారి కుటుంబాన్ని పరా మాసించారు. అలాగే మండల కేంద్రంలోని రైతు వేదికలో 19 మంది లబ్ధిదారులకు కల్యాణ చెక్కులను అందించారు. ఇటీవల సూరారం గ్రామంలోని మాజీ పీఏసీఎస్ చైర్మన్ చింతల సత్యనారాయణ తండ్రి మృతి చెందడంతో ఆ కుటుంబం తో పాటు సూరారం గ్రామ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామస్వామిని, కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన చేపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మాలతీ , ఎంపీడీవో దామోదర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మోహను నాయక్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ తో పాటు వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 50 మంది విద్యార్థులు ఇంటర్వ్యూల హాజరు కాగా 15 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ జె శ్రవణ్ కుమార్ లు తెలిపారు డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో క్యూస్ కార్ప్, అపోలో హాస్పిటల్, ముత్తూట్ ఫైనాన్స్, టీం లీజ్ తదితర కంపెనీల ప్రతినిధులు మ్యాజిక్ బస్ ప్రతినిధులు రమేష్,నరేష్ పాల్గొన్నారు. వివిధ కంపెనీలకు ఎన్నికైన 15 మంది విద్యార్థులకు స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గౌరవనీయులు మల్లుగారి పద్మ నర్సాగౌడ్, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎంపిక పత్రాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి, వి. వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపకేత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

### పోతిరెడ్డిపల్లి గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

-గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య ..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక ).



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రం ఘనంగా ప్రారంభించారు. పోతిరెడ్డిపల్లిలో వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లిగ్రామపంచాయతీ పరిధిలో స్థానిక బస్టాండ్ వద్ద గ్రామ సర్పంచ్ గజ్జెల మొగిలయ్య.. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ చలివేంద్రం ద్వారా బస్టాండ్కు వచ్చే ప్రయాణికులు, గ్రామ ప్రజలు, దారిన వెళ్లే వారికి చల్లని తాగునీరు అందుబాటులో ఉంచారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు దాహార్తి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జెలమొగిలయ్య మాట్లాడుతూ...వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఎండల సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఆదివాసీలకు ప్రత్యేక మతం (ట్రైబల్ రిలీజియన్ ని) కేటాయించాలి

-తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారంఏప్రిల్09(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున మహబూబాబాద్ జిల్లాలో పలు ప్రభుత్వ కార్యక్రమాల లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి (అనసూయ) సీతక్క. అనంతరం తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ని తన స్వగృహం లో పరామర్శించి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, దేశ వ్యాప్తంగా జరిగే కులగణనలో భాగంగా ఆదివాసీల ప్రత్యేక సాంస్కృతి, సంప్రదాయలు, ఆచార వ్యవహారాలను పరిగణశీలోకి తీసుకొని, ఆదివాసీలకు ప్రత్యేక మతం (ట్రైబల్ రిలీజీయన్)ని కేటాయిచాలని, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కు మేమేరాండంను సమర్పించిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, వారితో పాటుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకట రత్నం, కొత్తగూడ మండల ఆదివాసి హక్కుల పోరాట సమితి కుటుం దెబ్బ అధ్యక్షుడు పూనేం సందీప్, తదితరులు ఉన్నారు.

# మండలకమిటీ ఆధ్వర్యంలోఘనంగా రేగా కాంతారావు జన్మదిన వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9**

సుజాతనగర్ అయ్యప్ప స్వామి గుడిలో అన్న దానం కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సెంటర్ లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యుడు,అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజలు మెచ్చిన దమ్మున్న ప్రజా నాయకుడు ప్రజల ఆపద్బాంధవుడు అన్నా అంటే నేనున్నాను అని ముందుండే మన లీడర్ గౌరవనీయులు రేగా కాంతారావు జన్మదిన సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గుడిలో అన్నదాన కార్యక్రమంచేయడం జరిగింది రేగా కాంతారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ సీనియర్ నాయకులు చెల్ల చెల్ది రవి మండేపూర్ణచంద్రరావు అమన్ రాజేష్ గూని నరసింహారావు బూరుగు భార్గవ్ మండే నరసింహారావు చెల్లి నాని తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎలైట్ వరల్డ్ రికార్డ్ సాధించిన అన్నదమ్ములు

**-జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర అభినందనలు.**

**కామారెడ్డి , ఏప్రిల్ 09,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు చిన్నారులు ఆధ్యాత్మిక రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా పేరును దేశవ్యాప్తంగా మారుమోగించారు. భిక్నూర్ ఎస్.ఐ. ఆంజనేయులు కుమారులు కుశాల్ మనోహర్ యాదవ్, కార్తీక్ మనోహర్ యాదవ్ భగవద్గీత పఠనంలో 'ఎలైట్ వరల్డ్ రికార్డ్' సాధించి గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు.700 శ్లోకాలు కంఠతా..గత రెండేళ్లుగా 'గీతా పరివార్' ఆన్‌లైన్ తరగతుల్లో శిక్షణ పొందిన ఈ చిన్నారులు, భగవద్గీతలోని 18 అధ్యాయాలలో గల 700 శ్లోకాలను అనర్గళంగా పఠించే సామర్థ్యాన్ని సంపాదించారు. వీరి అకుంఠిత దీక్షకు గుర్తింపుగా "గీతావ్రతి" పట్టా లభించింది. బెంగళూరులో జరిగిన "జ్ఞానస్మృతి" వేదికపై వీరు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రపంచ రికార్డు సర్టిఫికేట్‌ను అందుకున్నారు. కురుక్షేత్ర నుండి శృంగేరి వరకు ప్రశంసల జల్లు: వీరి ప్రతిభను గుర్తించిన శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారు వీరిని ఆశీర్వదించారు. అలాగే, ఇటీవల హర్యానాలోని కురుక్షేత్రలో జరిగిన సహస్ర గీతాపఠనంలో యోగా గురువు బాబా రాందేవ్, అయోధ్య రామాలయ ట్రస్టు కోశాధికారి గురు గోవింద్ గిరి చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. జిల్లా ఎస్పి అభినందనలు చిన్నారుల అరుదైన విజయాన్ని తెలుసుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర గురువారం వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించుకొని అభినందించారు.

# చిన్న శంకరంపేట మండలంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సుడిగాలి పర్యటన





**-కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట(తెలంగాణ పత్రిక)ఏప్రిల్ 9**

వారం రోజుల క్రితం చిన్న శంకరంపేట మండలంలోని టీ. మాందాపూర్ తండ పంచాయతీలో మాలావత్ ప్రసాద్- తిరుమల దంపతుల కుమార్తె ప్రణయ్ శ్రీ ప్రమాదవశాస్తు బకెట్ నీటిలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రోహిత్ గురువారం వారి కుటుంబాన్ని పరా మాసించారు. అలాగే మండల కేంద్రంలోని రైతు వేదికలో 19 మంది లబ్ధిదారులకు కల్యాణ చెక్కులను అందించారు. ఇటీవల సూరారం గ్రామంలోని మాజీ పీఏసిఎస్ చైర్మన్ చింతల సత్యనారాయణ తండ్రి మృతి చెందడంతో ఆ కుటుంబం తో పాటు సూరారం గ్రామ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రామస్వామిని, కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన చేపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మాలతీ , ఎంపీడీవో దామోదర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మోహను నాయక్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ తో పాటు వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోజు కి చేరిన కార్మికుల సమ్మె

**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 9:(తెలంగాణ పత్రిక)**



మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె గురువారం రెండవ రోజు. మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులు భహిష్కరించి విద్యుత్తు కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరరావు, జేఏసీ మిర్యాలగూడ కార్యదర్శి నర్సింగ్ రాము అధ్యక్షుడు నెమలి ఆదిరెడ్డి మాట్లాడుతూ వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, వారికి ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ గా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు ,గాలిబ్ సాబ్, ఆనంద్, లలిత, సరిత,ఈ కార్యక్రమంలో 1104 కార్యదర్శి నరేందర్ రెడ్డి, అధ్యక్షులు షఫీ ఖాన్, 327 కార్యదర్శి రాజేశ్వరరావు, అధ్యక్షులు వై ఆంజనేయులు, టీ ఆర్ వి కె ఎస్ కార్యదర్శి సైదులు, మైనారిటీ సంఘం అధ్యక్షులు ఎండీ రిజ్వాన్, ఎస్ సి ఎస్టీ కార్యదర్శి అశోక్ సబ్ డివిజన్ నాయకులు దైద వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మాలోత్ బాలు నాయక్

**-మానుకోట బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో**

**పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్09.(తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా, అప్పరాజు పల్లి గ్రామానికి చెందిన, మాలోత్ బాలు నాయక్ ను గురువారం రోజున మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అదేవిధంగా గూడూరు మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్ లా ఆధ్వర్యంలో, గూడూరు మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన మాలోతు బాలు నాయక్ కు, జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, గూడూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్ లు నియామక పత్రాన్ని అందజేశారు. తథానంతరం మండల కార్యదర్శిగా తాను ఎన్నికవ్వడానికి సహకరించిన జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న, మేరెడ్డి సురేందర్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ కమల, అలాగే నాయకపల్లి సర్పంచ్ వీరన్నలకు, గూడూరు మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోత్ బాలు నాయక్ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ రెండవ కామారెడ్డి వైద్యుడికి రాష్ట్ర స్థాయి పదవి

**కామారెడ్డి ,ఏప్రిల్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డిపట్టణానికి చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణుడు, జనని హాస్పిటల్‌లో సీనియర్ పీడియాట్రిషన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ ఈ. అరవింద్ కుమార్ గౌడ్ ని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లోని కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ కమిటీకి కో-ఆప్టెడ్ సభ్యునిగా నియమించారు. నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్రంలో వైద్యులు తమ జ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవడం తప్పనిసరి. ఈ క్రమంలో ప్రతి వైద్యుడు ప్రతి సంవత్సరం 5 క్రెడిట్ పాయింట్లు (సుమారు 40 గంటలు) కలిగిన సి పి డి కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉంటుంది.

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న చిన్న శంకరంపేట సర్పంచ్



**-కంజర్ల చంద్రశేఖర్**

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 9**

చిన్న శంకరం పేట కేంద్రంలో ఎన్నికలో ఇచ్చిన హామీలలో భాగంగా ముస్లిం సోదరులకు మండల కేంద్రంలో గల మజీద్ పైన స్లాబ్ వేయించడం జరిగింది సర్పంచ్ గారికి ముస్లిం సోదరులు శాలువాతో సన్మానం చేసి ఆనందం వ్యక్తం చేశారు ఇలా హామీలు గుర్తించుకొని నెరవేర్చడం సర్పంచ్ చంద్రశేఖర్ గారికి దక్కుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ సోదరులు పాల్గొన్నారు.

# కొండపాకలో అంగన్వాడి పిల్లలకు వాటర్ బాటిళ్లు అందజేసిన వార్డు సభ్యుడు మిడిదొడ్డి మధు



**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం కొండపాక గ్రామంలో బుధవారం ఎనిమిదో వార్డు సభ్యుడు మిడిదొడ్డి మధు అంగన్వాడి పిల్లలకు వాటర్ బాటిల్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వేసవి కాలం సమీపించిన వేళ చిన్నారులకు వాటర్ బాటిల్ అవసరం దృష్టిలో ఉంచుకొని బాటిల్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు సభ్యుడు మిడిదొడ్డి మధు, ఎండి నియాజ్, కంది సాయి తేజ, అంగన్వాడీ టీచర్లు మాధవి,మల్లేశ్వరి, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు బాటిల్ అందజేసిన వార్డు సభ్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హిమ్మత్ నగర్ లో శిధిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకు పీల్లర్లు.. భయాందోళనలో గ్రామస్తులు

**-అధికారులు వెంటనే స్పందించాలి..వార్డు సభ్యురాలు నవ్య -భాస్కర్ రెడ్డి**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 9 ( తెలంగాణ పత్రిక).**



వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ దగ్గర వున్న 60,000లీటర్ల సామర్థ్యం గల మంచినీటి వాటర్ ట్యాంక్ గతంలో మంత్రి దామోదర్ రెడ్డి హయాంలో నిర్మించారు .ఈ యొక్క వాటర్ ట్యాంక్ పిల్లర్లు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ పంచాయతీ ఆవరణంలో నిత్యం ప్రజలు, పాఠశాల విద్యార్థులు ఈ యొక్క ప్రదేశం లో ఉండటం ,ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కావున దీనిపై అధికారులు స్పందించి ఈ వాటర్ ట్యాంకు సత్వరమే మరమత్మలు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కర్నకంటి నవ్య -భాస్కర్ రెడ్డి అధికారులను కోరుతున్నారు.

# జొన్న బస్తాల చోరీ


ముధోల్: 09ఏప్రిల్ (తెలంగాణ పత్రిక)



ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో రైతు వేదిక వద్ద మార్కంటి లక్ష్మణ్ రైతు సాగు చేసి విక్రయించడానికి సిద్ధంగా ఉన్న జొన్న బస్తాల గుర్తుతెలియని దొంగలు చోరీ చేసిన సంఘటన వెలుగు చూసింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని విట్టోలి గ్రామంలో వ్యవసాయ పంట పొలంలో సాగుచేసిన 50 జొన్న బస్తాలను కొనుగోలు కేంద్రానికి తరలించడానికి బుధవారం సిద్ధం చేసుకున్నట్లు తెలిపాడు. రాత్రి గుర్తుతెలియని దొంగలు వచ్చి జొన్న పంట బస్తాలను దొంగలించడం జరిగిందని రైతు పేర్కొన్నాడు. దొంగలించిన జొన్న పంట విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై ముధోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 9



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన ఆవునూరి మని ఇతని వయస్సు 25 సంవత్సరాలు సిరిసిల్లలో ట్రాక్టర్ మరమ్మత్తులు చేయించుకుని ఇంటికి వస్తుండగా వెంకటాపూర్ గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి పంట పనుల్లోకి దూసుకెళ్లింది ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పైనుంచి కింద పడి మని అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నది.

## మహిళసమాఖ్య ఆధ్వర్యంలో జెండర్ అంశంపై అవగాహన



కామారెడ్డి , ఏప్రిల్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం జెండర్ అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఒక్కో జెండర్ పాయింట్ పర్సన్‌గా మొత్తం 29 మంది పాల్గొన్నారు. గ్రామాల్లో హింసలేని కుటుంబాల నిర్మాణం, అంటరానితనం నిర్మూలన, జననం-మరణం నమోదు ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికుల నిర్మూలన, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. జెండర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ లింగ గౌడ్ సమాన పనికి సమాన వేతనం, కుటుంబాలకు అదనపు ఆదాయం అవసరం వంటి అంశాలను వివరించారు. ఎస్ఐ ప్రభాకర్ మానవ అక్రమ రవాణా నిర్మూలనపై మాట్లాడగా, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుప్రియ బాల్య వివాహాల నివారణపై సూచనలు చేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఏపిడీ విజయలక్ష్మి, ఐబీ డీపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్య సభ్యులు, ఏపీఎం శ్రీనివాస్ లు, సీసీలు, ఎంఎస్ఏ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పోరాట ఆది యోధుడు రాంజీ గోండు 166వ వర్ధంతి వేడుకలు


పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారంఏప్రిల్ 09. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, ఆదివాసీ హక్కుల కోసం తన ప్రాణాలను అర్పించిన మహా వీరుడు రాంజీ గోండు 166వ వర్ధంతి సందర్భంగా, కొత్తగూడ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోపాలపురం లో ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రాంజీ గోండు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు. ఆయన జీవిత గాథ, త్యాగాలు, ఆదివాసీ హక్కుల కోసం చేసిన పోరాటం గురించి విద్యార్థులకు వివరించారు. రాంజీ గోండు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడైన ఆదివాసీ యోధుడు. ఆయన చూపిన త్యాగ మార్గం మనకు స్ఫూర్తి దాయకం. సమాన హక్కులు, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరిచిపోలేనిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కల్తీ ఎల్లయ్య, ఉపాధ్యాయురాలు స్రవంతి, మాజీ సర్పంచులు వాసం. సారక్క, ఇరుప నర్సమ్మ, ఆదివాసి పోరాట నాయకులు వాసం రామయ్య (కోటి) వాసం. శ్రీను (జంగు), వాసం పొమ్మయ్య, ఆలూరి కొమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుకు అభినందనల వెల్లువ





-వరుస సన్మానాలతో ఘన సత్కారం

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షులు, రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు కి అన్ని వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన సేవలకు గుర్తింపుగా వివిధ సంఘాలు ప్రముఖులు వరుసగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, ఎస్సీ స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్లు రుక్మారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్.ఎస్. జైపాల్ మాట్లాడుతూ "విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ హాస్టల్ ఫోరం ఉద్యోగ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న రుక్మారావు అందరికీ ఆదర్శం. దళిత రత్న అవార్డు ఆయన నిరంతర సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపు" అని అన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు (హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు) రుక్మారావును మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకుంటూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరర్ తిరుపతిరావు మాట్లాడుతూ సమాజ సేవ పట్ల అంకితభావం విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, ఉద్యోగ సంఘ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న రుక్మారావు సేవలు ఎంతో ప్రశంసనీయం. ఈ అవార్డు వారి కృషికి వచ్చిన న్యాయమైన గుర్తింపు మాత్రమే కాకుండా మాకు అందరికీ ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఇక గురువారం మాజీ సైనిక ఉద్యోగులు కూడా రుక్మారావును ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగరంలోని మమతా రోడ్డులోని ఇంటర్నేషనల్ స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఎం.అరుణ్, ఇండియన్ వెటర్న్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు హనుమంతరావు శాలువా జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.అరుణ్ మాట్లాడుతూ "గత 15 సంవత్సరాలుగా హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రుక్మారావు ఉద్యోగులందరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నారు" అని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎన్నికైన జెడ్.ఎస్. జైపాల్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, సిహెచ్. నాగమణి, బాలాజీ, వసంత, మాధురి, పులాన్ దేవి, హనుమంతరావు, బాలు, నరసింహారావు తదితరులతో పాటు డిగ్రీ లెక్చరర్ వడిగ రాజ్ కుమార్, జానపద కళాకారుడు మోదుగు గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో గంజాయి పట్టివేత, కేసు నమోదు

వనపర్తి, ఏప్రిల్ 9 (తెలంగాణ పత్రిక)



వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదు చేశారు.పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బాలాజీ ధాబా సమీపంలో ఇద్దరు వ్యక్తులు గాంజాయ్ అమ్మడానికి వస్తున్నట్టు సమాచారం రావడంతో పెబ్బేరు తాసిల్దార్, ఇద్దరు గవర్నమెంట్ పంచులను పిలిపించుకుని క్లూస్ టీం వారి సహాయంతో అక్కడికి వెళ్ళారు. ప్రవీణ్ కుమార్, బబ్లు కుమార్ సింగ్, బీహార్ రాష్టం గత కొన్ని రోజులుగా బాలాజీ రైస్ మిల్ లో పని చేస్తున్నారు. ధీరజ్ ఠాకూర్ షేరుపల్లి దగ్గర ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో హమలిగా పని చేస్తూన్నాడు. ప్యాకెట్ 200/- చొప్పున తీసుకుని అవసరం ఉన్న వారికి 400/- చొప్పున అమ్మి లాభాలు పొందుతున్నారు. వీరిద్దరిని తీసుకొని అక్కడికి వెళ్లి దిరాజ్ ఠాకూర్ ను పట్టుకుని అతని దగ్గర నుండి 12 ప్యాకెట్ల గంజాయి సుమారు 48 గ్రాములు స్వాధీనం చేసుకొని అతనిని విచారించగ అతను గత 45 రోజుల క్రితం బీహార్ నుంచి రన్వీర్ అనే వ్యక్తి దగ్గర 250 గ్రాములు తీసుకొచ్చి ప్రవీణ్, బబ్లు సింగ్ ద్వారా అమ్మినట్లు ఎస్ఐ తెలిపారు. మొత్తంగా 64 గ్రాముల గంజాయి, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని గతంలో వీరి వద్ద నుండి వైశాకాపూర్ గ్రామానికి చెందిన అజిత్ నాయుడు, రాకేష్, పెబ్బేరు కు చెందిన వెంకటేష్, చింతకాయల శివ అనే నలుగురు వ్యక్తులు గాంజాయ్ వాడుతున్నట్టు చెప్పారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ నేత దిండిగల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు పాగ యోనా, దాసరి శ్రీను



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 9



ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమ నేత దిండిగల రాజేందర్ ను ఇల్లందు పట్టణంలో ఖమ్మం పాత్రికేయులు, పాగ యోనా, దళిత ఉద్యమ నేత దాసరి శ్రీను తో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమంలో అనేకమైన ఆటుపోట్లను ఎదుర్కొని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి దిండిగల రాజేందర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎంతో కృషి చేశారని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తాను ఎంతో కష్టపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి నేను ఎంతో కృషి చేశానని అన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పాత్రికేయులు పాగ యోనా, దళిత ఉద్యమ నాయకులు దాసరి శ్రీను, ఖమ్మం ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత బొల్ల సైదులు, బండి కోటేశ్వరరావు తదితరులు దిండిగల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అభినందనలు తెలియజేశారు.

# జీడిమెట్లలో భారీ అగ్ని ప్రమాదం.. రోడ్లపై ఎగిసిపడుతున్న డ్రమ్ములు




హైదరాబాద్:ఏప్రిల్ 09.


నగర పరిసర ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు స్థానికులను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రాంరెడ్డి నగర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అక్రమంగా నిల్వ ఉంచిన సాల్వెంట్ డ్రమ్స్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి.మంటల తీవ్రతతో కెమికల్ సాల్వెంట్స్ నిండిన డ్రమ్స్ రోడ్లపై ఎగిసిపడుతూ పేలిపోవడంతో పరిస్థితి మరింత భయానకంగా మారింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలు, దట్టమైన పొగ కారణంగా స్థానికులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు.ఇదిలా ఉండగా, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో మరో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డెకరేషన్ సామగ్రి నిల్వ ఉంచిన గోదాములో మంటలు చెలరేగి, పక్కనే ఉన్న ఇంటికి కూడా వ్యాపించాయి. ప్లాస్టిక్ పదార్థాలు ఎక్కువగా ఉండటంతో దట్టమైన పొగ కాలనీలో వ్యాపించింది. అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బిజినెస్

# ఐదు రోజుల జోరుకు బ్రేక్... భారీ నష్టాల్లో మార్కెట్లు

తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

గత ఐదు రోజులుగా లాభాల జోరు చూపిన దేశీయ స్టాక్ మార్కెట్లకు గురువారం బ్రేక్ పడింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న చమురు ధరలు, అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ పై నెలకొన్న అనిశ్చితి ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపగా, సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. వివరాల్లోకి వెళితే, సెన్సెక్స్ 931.25 పాయింట్లు పతనమై 76,631.65 వద్ద ముగిసింది. నిఫ్టీ 222.25 పాయింట్లు నష్టపోయి 23,775.10 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సెషన్ ఆద్యంతం అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, లార్సెన్ అండ్ టుబ్రో వంటి దిగ్గజ షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. ప్రధాన సూచీలు బలహీనపడినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మాత్రం కొంత నిలకడగా ఉన్నాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.25 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.20 శాతం చొప్పున స్వల్ప లాభాలతో ముగియడం గమనార్హం. రంగాల వారీగా చూస్తే, బ్యాంకింగ్ షేర్లు మార్కెట్‌ను కిందికి లాగాయి. మరోవైపు, మెటల్ స్టాక్స్ కొంత మద్దతునిచ్చి టాప్ గెయినర్‌గా నిలిచింది. అమెరికా పట్ల తీవ్ర అవిశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బఘేర్ ఘలీబాఫ్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో ఆందోళన పెంచాయి. కాల్పుల విరమణ ఒప్పందాలను అమెరికా పదేపదే ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ పరిణామాలతో ఐదు రోజులుగా కొనసాగుతున్న రూపాయి ర్యాలీకి కూడా బ్రేక్ పడింది. టెక్నికల్ పరంగా నిఫ్టీ 23,600 స్థాయికి



దిగువకు పడిపోతే మరింత అమ్మకాల ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## వీయుద్ధానికి బ్రేక్ మార్కెట్‌కు జోష్



తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

పశ్చిమాసియాలో యుద్ధ సైరన్ ఆగింది.. దలాల్ స్ట్రీట్‌లో బుల్ బాజా మోగింది. యుద్ధాన్ని రెండు వారాలపాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా-ఇరాన్ ప్రకటించడం, దీంతో ముడి చమురు ధర భారీగా తగ్గడంతో భారత్ సహా ప్రపంచ స్టాక్ మార్కెట్ వర్గాల్లో ఉత్సాహం ఉరకలేసింది. ద్రవ్యోల్బణం మళ్లీ పెరగవచ్చున్న ఆందోళనల నేపథ్యంలోనూ ఆర్‌బీఐ రెపో రేటును పెంచకపోవడం, రూపాయి బలోపేతం వంటి అంశాలు మన మార్కెట్లో ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మరింత మెరుగుపరిచింది. ఇన్వెస్టర్లు ఇంధనం, విమాన యానం, బ్యాంకింగ్ సహా అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్లను పోటెత్తించడంతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు రివ్వున ఎగిశాయి. బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 3,018.96 పాయింట్లు (4 శాతం) పెరిగి 77,635.54 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 2,946.32 పాయింట్ల (3.95 శాతం) వృద్ధితో 77,562.90 వద్ద స్థిరపడింది. సూచీ లాభపడటం వరుసగా ఇది ఐదో రోజు. ఒక దశలో 900 పాయింట్లకు పైగా పెరిగి 24,000 స్థాయిని తాకిన నిఫ్టీ.. చివరకు 873.70 పాయింట్ల (3.78 శాతం) లాభంతో 23,997.35 వద్ద ముగిసింది. గత 11 నెలల్లో సూచీలకు ఇదే అతిపెద్ద ఒక్కరోజు లాభం. ఈక్విటీ ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఒక్క రోజులో రూ.16.25 లక్షల కోట్లు పెరిగి రూ.445.51 లక్షల కోట్లకు (4.81 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది.

# బిట్‌కాయిన్‌ను నేను సృష్టించలేదు.. బ్రిటిష్ క్రిప్టాలజిస్టు స్పష్టీకరణ



తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ సృష్టికర్త గురించి న్యూయార్క్ టైమ్స్‌లో ఇటీవల ప్రచురితమైన కథనం ప్రస్తుతం క్రిప్టో ప్రపంచంలో సంచలనం సృష్టిస్తోంది. బిట్‌కాయిన్‌ను సతోషీ నకమోటో అనే మారుపేరుతో ఒక వ్యక్తి సృష్టించారన్న కథనం తెలిసిందే. ఆ వ్యక్తి బ్రిటన్‌కు చెందిన క్రిప్టాలజిస్టు ఆడమ్ బ్యాక్ అని వ్యాసకర్త తన కథనంలో తాజాగా రాసుకొచ్చారు. సతోషీ, ఆడమ్ బ్యాక్‌ల ఆన్‌లైన్ యాక్టివిటీల్లో చాలా దగ్గరపోలికలు ఉన్నాయని చెప్పారు. తన వాదనకు బలం చేకూర్చే పలు ఆధారాలను కూడా కథనంలో పేర్కొన్నారు. ఈ కథనం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో ఆడమ్ బ్యాక్ తాజాగా స్పందించారు. తాను సతోషీని కాదని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని రాసిన వ్యక్తి పొరపాటు పడ్డారని వివరించారు. అయితే, అప్పట్లో తాను క్రిప్టోగ్రఫీతో సమాజానికి జరిగే మేలు గురించి ఆన్‌లైన్ వేదికల్లో చర్చించేవాడినని చెప్పారు. ఎలక్ట్రానిక్ క్యాష్, ఆన్‌లైన్ ప్రైవసీ వంటి అంశాలపై తన అభిప్రాయాలను పంచుకునే వాడినని అన్నారు. సతోషీ పోస్టులు, ఈమెయిల్స్‌లో వాడిన భాషకు తన శైలికి మధ్య అనేక పోలికలు ఉండటం యాదృచ్ఛికమని స్పష్టం చేశారు. ఈ రంగంలో ప్రవేశం ఉన్న వారు చాలా మంది అలాంటి పదజాలాన్నే వాడుతుంటారని చెప్పుకొచ్చారు. సతోషీ ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉన్న సమయాల్లో ఆడమ్ మౌనంగా ఉండటం, సతోషీ తప్పుకున్న సమయాల్లో ఆడమ్ యాక్టివ్‌గా ఉన్న వైనం ఆ ఇద్దరూ ఒకరే అనేందుకు ఆధారమని న్యూయార్క్ టైమ్స్ కథనంలో వ్యాసకర్త పేర్కొన్నారు. ఇవన్నీ యాదృచ్ఛిమని ఆడమ్ స్పష్టం చేశారు. కేవలం 21 మిలియన్‌ల బిట్‌కాయిన్స్ ఉండేలా సతోషీ ఈ వ్యవస్థను డిజైన్ చేశారు. సతోషీ వద్ద ఇప్పటికీ పెద్ద సంఖ్యలో బిట్‌కాయిన్స్ ఉన్నాయని టెక్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. వాటి విలువ నేటి రేట్స్ ప్రకారం 70 బిలియన్ డాలర్లకు పైనే ఉండవచ్చనేది ఒక అంచనా. అయితే, తన వద్ద బిట్‌కాయిన్స్ పెద్దగా లేవని ఆడమ్ చెప్పుకొచ్చారు. అప్పట్లో వాటి కోసం మరింతగా మైనింగ్ చేయనందుకు ఇప్పటికీ తనపై తనకు కోపమని అన్నారు.

# స్మృతి, పలాశ్ ఒకటి కానున్నారా.. ఇరు కుటుంబాల భేటీ




తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

టీమిండియా స్టార్ మహిళా క్రికెటర్, స్మృతి మంధాన త్వరలో పెళ్లి పీటలెక్కనున్నారా బాలీవుడ్ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌తో ఆమె వివాహం జరగనుందా అంటే అవుననే అంటున్నాయి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తాజా దృశ్యాలు. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్న స్మృతి, పలాశ్ ఇటీవల పెళ్లికి సిద్ధపడిన విషయం తెలిసిందే. అయితే, వారి మధ్య విభేదాలు పొడసూపడంతో ఆ వివాహం ఆగిపోయింది. ఆ తర్వాత స్మృతి, పలాశ్ విడిపోయారని ప్రచారం జరిగింది. ఇందుకు తగ్గట్లే సోషల్ మీడియాలో వారు ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకున్నారు. అయితే, తాజాగా ఇరు కుటుంబాలు కలిసిపోయాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఈ వార్తలకు బలం చేకూరుస్తూ, ఇరు కుటుంబాలు కలిసిన ఒక వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ ప్రైవేట్ వేడుకలో స్మృతి, పలాశ్ కుటుంబ సభ్యులు ఎంతో ఆప్యాయంగా మాట్లాడుకోవడం కనిపించింది. దీంతో వీరి పెళ్లి ముహూర్తాలపైనే చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది.

# ప్రైజ్ ట్యాగ్ వల్లే సమస్యలన్నీ.. గ్రీన్‌కు కొంత విశ్రాంతి నివ్వండి



తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

కామెరూన్ గ్రీన్.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ప్లేయర్. ఐపీఎల్ 2026 వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ అతడిని ఏకంగా రూ.25.20కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. తీరా చూస్తే.. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతూ ఆశించిన స్థాయిలో ప్రదర్శన కనబర్చడం లేదు. ఇదిలా ఉంటే.. పనిభారం కారణంగా అతడిని బౌలింగ్‌కు కూడా పంపడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో జట్టు వ్యూహాలపై ప్రశ్నలు తలెత్తడం సహజం. కామెరూన్ గ్రీన్ ఫామ్ విషయంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'గ్రీన్ బ్యాటింగ్ చేసే విషయంలో ఆత్మవిశ్వాసం లోపించింది. గతంలో అతడు ముంబై ఇండియన్స్‌కు ఆడినప్పుడు చూపిన దూకుడు ఇప్పుడు చూపించడం లేదు. క్రీజులో కొంత ఆందోళనగా కనిపిస్తున్నాడు. అతడిపై ప్రైజ్ ట్యాగ్ పడిందనడంలో సందేహమే లేదు. ఇలా ఒత్తిడి పెంచుతూ జట్టులో ఉంచే కంటే అతడికి కాస్త విశ్రాంతినివ్వండి. తర్వాత టాపార్డర్‌లో బ్యాటింగ్‌కు పంపండి. గ్రీన్ తిరిగి పుంజుకుంటాడని ఆశిస్తున్నా' అని తెలిపాడు.

### ఆ నిర్ణయం సరైంది కాదు..

పంజాబ్ కింగ్స్-కేకేఆర్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో కేకేఆర్ తీసుకున్న వ్యూహ నిర్ణయాలపై ఫించ్ విమర్శలు గుప్పించారు. వర్షం, మేఘావృత వాతావరణం ఉన్నప్పటికీ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోవడం సరైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. 'పిచ్ కవర్‌లో ఉండి, వర్షం పడే అవకాశం ఉన్నప్పుడు ముందుగా బ్యాటింగ్ చేయడం అర్థంలేని నిర్ణయం. ఇలాంటి పరిస్థితుల్లో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం డీఎల్ఎస్ పరంగా కూడా అనుకూలం' అని అన్నాడు. కాగా ఆలస్యంగా ప్రారంభమైన ఆ మ్యాచ్ 3 ఓవర్ల దగ్గరే ఆగిపోయింది. అప్పటికే కేకేఆర్ 2 వికెట్లు కోల్పోయింది. వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు.

## స్పోర్ట్స్

# కోహ్లీతో పోలిక... జర్నలిస్టు పై బాబర్ అజామ్ ఆగ్రహం!




తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2026లో, స్టార్ ఆటగాడు బాబర్ అజామ్ మైదానం బయట తన అసహనాన్ని ప్రదర్శించాడు. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీతో తనను పోలుస్తూ ఓ జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు తీవ్రంగా స్పందించాడు. హైదరాబాద్ కింగ్స్‌మెన్ పై పెషావర్ జల్మీ చివరి బంతికి ఉత్కంఠ విజయం సాధించిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ మ్యాచ్‌లో పెషావర్ 146 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా, బాబర్ అజామ్ 37 బంతుల్లో 43 పరుగులు చేశాడు. అయితే, జట్టు గెలిచినప్పుడు అతను క్రీజులో లేకపోవడంతో, మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఓ జర్నలిస్టు కోహ్లీలా మ్యాచ్‌లను ముగించడంలో విఫలమవుతున్నారా అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు బాబర్ కాస్త ఘాటుగానే బదులిచ్చాడు. "ఈ పోలికలను ఇకనైనా ఆపండి. ఈ విషయాలను మీలోనే ఉంచుకోండి. పోల్చడం మానేసి ముందుకు సాగండి. నేను మ్యాచ్‌లు ముగించలేనని మీరు తప్పుగా అనుకుంటున్నారు" అంటూ అసహనం వ్యక్తం చేశాడు. ఈ సంభాషణ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది. పాకిస్థాన్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా పేరుగాంచిన బాబర్ అజామ్, టీ20 ఫార్మాట్‌లో తన స్ట్రైక్ రేట్, మ్యాచ్ ఫినిషింగ్ సామర్థ్యం పై తరచూ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ పీఎస్ఎల్ సీజన్‌లో ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లలో 126.15 స్ట్రైక్ రేట్‌తో 82 పరుగులు చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో ఆడుతున్న విరాట్ కోహ్లీ, ఈ సీజన్‌లో రెండు మ్యాచ్‌లలో 173.21 స్ట్రైక్ రేట్‌తో 97 పరుగులు సాధించాడు.

తెలంగాణ పత్రిక


# వదిన పై రూ.2 కోట్ల పరువునష్టం దావా వేసిన నటి హన్సిక

తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9





ప్రముఖ సినీ నటి హన్సిక మోత్వాని, తన వదిన, టీవీ నటి ముస్కాన్ నాన్సీ జేమ్స్‌పై రూ.2 కోట్ల పరువునష్టం దావా వేశారు. తనపై, తన సోదరుడు ప్రశాంత్ మోత్వానిపై ముస్కాన్ గృహ హింస ఆరోపణలు చేయడంతో తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆరోపిస్తూ హన్సిక ముంబై సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆమె తరఫున న్యాయవాది అద్నాన్ షేక్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ ప్రకారం తన సోదరుడు ప్రశాంత్‌తో వివాహ సమయంలో ముస్కాన్ రూ.27 లక్షలు అప్పుగా తీసుకున్నారని, దాన్ని తిరిగి చెల్లించకుండా తప్పించుకోవడానికే సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హన్సిక పేర్కొన్నారు. తన సోదరుడి వైవాహిక జీవితంతో తనకు పరిమిత ప్రమేయం మాత్రమే ఉందని, వారు నివసించే ఇంట్లో తాను లేనని స్పష్టం చేశారు. గతంలో ముస్కాన్.. తన భర్త ప్రశాంత్‌తో పాటు హన్సికపై కూడా వేధింపులు, గృహ హింస ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహ సమయంలో ఖరీదైన బహుమతులు డిమాండ్ చేశారని, వారి వేధింపుల వల్లే తనకు బెల్స్ పాల్సీ (ముఖ పక్షవాతం) వచ్చిందని ఆమె ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలను హన్సిక పూర్తిగా ఖండించారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఆమె గతంలో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాజా పరువునష్టం దావాలో భాగంగా ముస్కాన్ తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఆమెను నిలువరించాలని కోర్టును హన్సిక కోరారు. సివిల్ దావాతో పాటు, భారతీయ న్యాయ సంహిత కింద అంధేరిలోని మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ పరువునష్టం కేసు కూడా దాఖలు చేశారు. ప్రశాంత్, ముస్కాన్ 2020లో వివాహం చేసుకోగా, 2022 నుంచి విడిగా ఉంటున్నారు. దిండోషి సెషన్స్ కోర్టులో ఈ పరువునష్టం దావా త్వరలో విచారణకు రానుంది.

# పవన్ నాకు ఒక శిఖరంలా కనిపించారు... కర్మయోగిని చూశాను: దర్శకుడు బాబీ

తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9



సినిమా రంగంలో రారాజుగా వెలిగినా, నేడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నా.. పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ప్రముఖ దర్శకుడు బాబీ కితాబునిచ్చారు. ఎక్స్ వేదికగా బాబీ స్పందిస్తూ... "ఆయన్ని కలవడానికి వెళుతున్నప్పుడు నాలో చిన్న ఉద్వేగం... గతంలో ఆయనతో పనిచేసిన టైములో అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తి. కానీ ఇప్పుడు... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్. నేను వెళ్ళేసరికి చిరునవ్వులు చిందిస్తున్న ఒక ఋషిలా కనిపించారు... రాజకీయాల్లో తమ ఆస్తుల్ని పెంచుకున్న వ్యక్తుల గురించి విన్నాం, చూశాం... కానీ అన్ని సౌకర్యాలని వదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం బతుకుతున్న ఆయన నాకు ఒక శిఖరంలా కనిపించారు. అక్కడ ఉన్నంత సేపు ఆయన నాపై చూపించిన ప్రేమకు ఫిదా అయిపోయాను. చివరగా ఒక్క మాట చెబుతున్నాను... జ్ఞానం కోసం రాజభోగాలు వదిలేసి అడవులు పట్టిన బుద్ధుడిని మనం చరిత్రలో చదువుకున్నాం. జనం కోసం తన సుఖాలన్నీ వదులుకొని నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని ఇవాళ చూశాను" అని ప్రశంసించారు.

# నా జీవితంలో ఒక బ్రేకప్ ఉంది: కృతి శెట్టి

తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9



'ఉప్పెన' బ్యూటీ కృతి శెట్టి, 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా విడుదలకు సిద్ధమైంది. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో ఈ ఇద్దరు సెలబ్రిటీలు తమ బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి. కృతి శెట్టి మాట్లాడుతూ... తనకు గతంలో ఒకసారి బ్రేకప్ జరిగిందని వెల్లడించింది. ఈ విషయం తన తల్లికి కూడా తెలుసని, ప్రస్తుతం మాత్రం తాను సింగిల్‌గా ఉన్నానని స్పష్టం చేసింది. అలాగే సోషల్ మీడియాలో తన పై నెగిటివిటీ ప్రచారం చేసే వారిని ఏమాత్రం ఆలోచించ కుండా వెంటనే బ్లాక్ చేస్తానని ఆమె క్లారిటీ ఇచ్చింది. ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ... తన లైఫ్ లో ఒకటి కాదు, చాలా బ్రేకప్స్ జరిగాయని నవ్వుతూ చెప్పాడు. అవతలి వాళ్లే తనను బ్లాక్ చేశారని నిజాయతీగా ఒప్పుకున్నాడు. కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు తాను చాట్ జీపీటీ కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడినని, అంతలా కష్టపడినా చివరకు సింగిల్‌గానే మిగిలిపోయానని సరదాగా వ్యాఖ్యానించాడు.

# 'డెకాయిట్'కు భారీ క్రేజ్... విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ మోత

తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9




యంగ్ హీరో అడవి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన 'డెకాయిట్' చిత్రం విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తోంది. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతుండటం సినిమాపై ఉన్న బజ్‌కు అద్దం పడుతోంది. విడుదలకు ఒక రోజు ముందే, యూఎస్ ప్రీమియర్ల ద్వారా ఈ సినిమా 220,000 డాలర్లకు (సుమారు రూ. 1.80 కోట్లు) పైగా వసూలు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితి భిన్నంగా లేదు. ప్రముఖ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో గత 24 గంటల్లోనే దాదాపు 30,000 టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ అసాధారణ స్పందనతో సినిమాకు భారీ ఓపెనింగ్స్ ఖాయమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, యూఎస్‌లో ప్రీమియర్ల కోసం 14,000కు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. గతంలో అడవి శేష్ నటించిన 'మేజర్' చిత్రం సాధించిన ప్రీమియర్ వసూళ్లను 'డెకాయిట్' అధిగమించడం విశేషం. సినిమాపై ఉన్న భారీ అంచనాలకు ఈ అడ్వాన్స్ బుకింగ్స్ నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఓవర్సీస్‌లో మోక్ష మూవీస్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తోంది. దర్శకుడిగా షనీల్ డియోకు ఇది తొలి చిత్రం. అడవి శేష్, షనీల్ డియో కలిసి ఈ చిత్రానికి కథ అందించారు. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాను చిత్రీకరించారు. ప్రకాశ్ రాజ్, అతుల్ కులకర్ణి, అనురాగ్ కశ్యప్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన డెకాయిట్ ట్రైలర్‌కు మంచి స్పందన రాగా, బాలీవుడ్ అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ కూడా ట్రైలర్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో, సుప్రియా యార్లగడ్డ నిర్మించిన ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

# రేణు దేశాయ్ పై అసభ్యకర కామెంట్.. గుంటూరు వ్యక్తి అరెస్ట్



తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

నటి రేణు దేశాయ్ సోషల్ మీడియా రీల్‌పై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్య పోస్ట్ చేసినందుకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై రేణు దేశాయ్ ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. చెన్నయ్య రుంజాల అనే వ్యక్తి తన యూట్యూబ్ ఖాతా నుంచి రేణు దేశాయ్ రీల్‌ను చూసి, దానిపై అనుచిత వ్యాఖ్య చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. నిందితుడు గుంటూరులో ఉన్నట్లు తెలుసుకుని, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితుడు తన ఫోన్ నుంచే ఆ కామెంట్ పెట్టినట్లు అంగీకరించాడు. ఆన్‌లైన్‌లో తనపై అసభ్యకరంగా మాట్లాడుతున్న వారిపై, తన వ్యక్తిగత జీవితంలోకి చొరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రేణు దేశాయ్ ఈ నెల ప్రారంభంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో విడాకులైనప్పటి నుంచి తాను వేధింపులు ఎదుర్కొంటున్నానని ఆమె గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. అభ్యంతరకరమైన కంటెంట్ పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ నేరాల గురించి 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# వాటికి దూరంగా ఉండండి: యువతకు రజనీకాంత్ కీలక సూచన



తెలంగాణ పత్రిక , ఏప్రిల్ 9

సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు. ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు. సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143